## నయా మాల్

# గ్యాడ్జెట్‌లకు ఒక బ్యాగు!



ఏదైనా ప్రయాణం చేస్తున్నాం అంటే.. దుస్తులకు ఓ బ్యాగు, మేకప్ సామగ్రికి ఒక బ్యాగు, తినుబండారాలకు ఓ బ్యాగు.. ఇలా వేటికవే సర్దుకోవడం అలవాటే. కానీ, కొన్నిసార్లు చార్జర్లు, ఇయర్ ఫోన్స్, పవర్ బ్యాంకు, యూఎస్‌బీ కేబుళ్లను దేంట్లో పెట్టాలా? అని ఆలోచిస్తాం. అందుకే ఇదిగో ఈ బుజ్జి బ్యాగు. దీని పేరు Marshal Tech Kit. దీంట్లో ఉన్న అరల్లో దేనికదే చక్కగా సెట్ అవుతాయి. రెండు సైజుల్లో ఈ బ్యాగుల్ని డిజైన్ చేశారు. పెద్ద సైజు బ్యాగులో స్టైలస్‌ను పెట్టుకునేందుకు ప్రత్యేక హోల్డర్ ఉంది. అంతేకాదు.. హార్డ్ డ్రైవ్‌ల్ని భద్రంగా పెట్టుకునేందుకు ఓ అర ఉంది. అలాగే, పవర్ బ్యాంక్ కోసం ఓ అర, వైర్‌లెస్ మౌస్‌ని పెట్టుకునేందుకు మరోటి ఉన్నాయి. దీంట్లో మెమరీ కార్డుల్ని కూడా సేఫ్‌గా దాచుకోవచ్చు.

**ధర :** రూ.873

**దొరికేచోటు :** https://tinyurl.com/fmsy47ez

# టెక్కీలకు శుభ్రత.. పరిశుభ్రత!



రోజులో ఎక్కువ సమయం గ్యాడ్జెట్‌లతోనే గడిపేస్తున్నారు. అలాంటప్పుడు వాటి శుభ్రత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తున్నారు? వాటిని ఎప్పుడైనా క్లీన్ చేస్తున్నారా? ఇదిగోండి.. Portronics Clean M Multifunctional 8-in-1 క్లీనింగ్ కిట్‌ని ప్రయత్నించండి. ఫోన్, ట్యాబ్లెట్, ల్యాప్‌టాప్, ఇయర్ బడ్స్.. ఇలా అన్నిటినీ చక్కగా శుభ్రం చేసుకోవచ్చు. చూడ్డానికి ఇదో చిన్న బాక్స్‌లా కనిపిస్తుందేగానీ.. దీంట్లో అన్నీ ఉన్నాయి. కీబోర్డుల్లో కీస్‌ని క్లీన్ చేసేందుకు కాస్త పొడవైన బ్రష్ ఒకటి... అలాగే, ఇయర్ బడ్స్‌లాంటి చిన్న గ్యాడ్జెట్ రంధ్రాల్లో దుమ్ము తొలగించేందుకు చిన్న బ్రష్‌లు ప్రత్యేకంగా ఉన్నాయి. కీబోర్డ్‌లను క్లీన్ చేసేటప్పుడు అవసరం మేరకు ప్రత్యేక 'కీ పుల్లర్' ద్వారా మీటల్ని బయటికి లాగొచ్చు. బాక్స్‌పైన అంటుకుని ఉన్న ఫైబర్ క్లాత్‌తో గ్యాడ్జెట్ తెరల్ని సుతారంగా శుభ్రం చేయొచ్చు.

**ధర :** రూ.349

**దొరికేచోటు :** https://tinyurl.com/3ms2e2vj

# ల్యాపీకి వేడి నుంచి ఉపశమనం!



'రోజుకు ఎన్ని గంటలు మీ ల్యాప్‌టాప్‌పై పని చేస్తున్నారు?' అని ఎవరినైనా అడిగి చూడండి. ఒకసారి కళ్లు పైకెత్తి.. 'సుమారు 10 నుంచి 12 గంటలు' అని చెప్పక తప్పదు. ఇంకొంతమంది.. ఇంకా ఎక్కువ టైమ్ కూడా ఉంటారు. అలాంటప్పుడు బుర్ర హీటెక్కకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. మరి, మీ ల్యాపీ సంగతేంటి? పొగలు కక్కుతూ పని చేయాల్సిందేనా? ఏం అక్కర్లేదు.. ఇదిగో ఈ Florican Portable Invisible Laptop Riser స్టాండ్‌ను వాడొచ్చు. దీన్ని ల్యాప్‌టాప్‌కి రెండు వైపులా క్లిప్పుల్లా పెట్టి వాడుకోవచ్చు. వర్క్ చేసేటప్పుడు స్టాండ్ మాదిరిగా ల్యాపీని పైకి లేపుతుంది. ప్రత్యేకంగా స్టాండ్‌ను తీసుకెళ్లే పని లేకుండా.. ఈ పోర్టబుల్ రైజర్ స్టాండ్ ల్యాపీలో భాగంగా కలిసిపోతుంది. . 10 నుంచి 17 అంగుళాల ల్యాప్‌టాప్‌ల్లో ఈ స్టాండ్‌ను వినియోగించొచ్చు.

**ధర :** రూ.238

**దొరికేచోటు :** https://tinyurl.com/nb67kedj

# వ్లాగర్ల కోసమే..





వంటలు మొదలుకుని ప్రపంచ పర్యాటకం వరకూ.. ఎవరైనా, దేని గురించైనా కంటెంట్ చేస్తున్నారు. పాడ్‌క్యాస్ట్‌లు ప్లాన్ చేస్తున్నారు. వీడియో వ్లాగ్స్ చేస్తున్నారు? మీరు కూడా అదే కోవలోకి వస్తే.. ఈ వ్లాగింగ్ కిట్‌ని ఒకసారి చూసేయండి. దీంతో చాలా సులభంగా వీడియోలు తీయొచ్చు. అందుకు అనువుగా ఓ మైక్రోఫోన్, లైట్, ట్రైపాడ్ ఫోన్ క్లిప్ ఉన్నాయి. జస్ట్.. దీన్ని టేబుల్‌పైన అమర్చుకుని.. వ్లాగ్స్ ప్లాన్ చేసుకోవచ్చు. ఇంటర్వ్యూలు చేసేయొచ్చు. స్టాండ్ పైభాగంలో మైక్రోఫోన్ ఉంటుంది. దీన్ని 3.5 కేబుల్‌తో ఫోన్‌కు కనెక్ట్ చేయొచ్చు. దీంతో నాయిస్ క్యాన్సిలేషన్‌తో వాయిస్ రికార్డ్ అవుతుంది. వెలుతురు కోసం ఎల్‌ఈడీ లైట్ ఆన్ చేసుకోవచ్చు. మీరు ఫోన్‌తో వీడియో తీస్తున్నట్టయితే 'ఫోన్ క్లాంప్'కి ఫోన్ అమర్చుకోవచ్చు. ఒకవేళ డీఎల్ఎస్ఆర్ కెమెరాని వాడుతున్నట్టయితే ట్రైపాడ్‌పై అమర్చుకునే వీలుంది. ట్రైపాడ్‌ని 7 రకాలుగా మార్పులు చేసుకునే వీలుంది.

**ధర :** రూ.569

**దొరికేచోటు :** https://tinyurl.com/5fkv2uz4